హృదయోపదేశము
హృదయోపదేశము అను ఆధ్యాత్మిక బైబిలు సత్యాలు మీ ఆత్మీయ యాత్రలో తోడ్పడగలవని మేము కోరుతున్నాము.
Email: info@wisdomfortheheart.in | Web : www.wisdomfortheheart.in

# ఆయన నీ గమ్యాన్ని నిర్దేశిస్తాడు

అపొ. కార్య 16:1-10

**పరిచయం :**

ఒక పాత నమూనా, టి. ఫోర్డ్ కారులో ఏదో లోపం ఏర్పడి అది రోడ్డుపై ఆగిపోయింది. ఒక యౌవనస్థుడు అది బాగైపరిగెత్తేలా చేయడానికి ఎంతో కష్టపడ సాగాడు. ఎంతో కష్టపడుతున్నాడు గాని, అది బాగౌవలేదు. ఒక తెల్ల జుట్టున్న ఒక పెద్దాయన అక్కడకు వచ్చాడు. పని చేస్తున్న యౌవనస్థుని తేరిపారచూచాడు. ఆ పిమ్మట ఇంజన్‌లో చేయవలసిన ఒక మార్పును ఆ పెద్దాయన సూచించాడు. ఆ యువకుడు ఆశ్చర్యపడ్డాడు గాని, ఆ యువకునికి తాను చెప్పినట్లుగా చెయ్యమని ఆ పెద్దాయన చెప్పాడు. ఆయన చెప్పినట్లే చేయడం జరిగింది. "ఇప్పుడు" నీ కారు నడుస్తుందని ఆ పెద్ద మనిషి అన్నాడు. అలాగే ఆ యువకుని కారు నడపడం ప్రారంభించింది. ఈ పెద్దాయనకు కారులు విషయం అంతగా ఎలా తెలుసు యని ఆశ్చర్యపడ్డాడు. నీకు ఖచ్చితంగా ఎలా తెలుసుయని ఆ యువకుడు ఆ పెద్దాయనను ప్రశ్నించాడు. ఆ పెద్ద మనిషి, అప్పుడు ఇలా అన్నాడు. నా పేరు హెన్రీపోర్ట్ – నేనే ఆ కారును తయారుచేసాను... గనుక అది ఎలా పనిచేస్తుందో నాకు తెలుసు.

**నిన్ను ఎవరు చేశారు?**

ప్రతి దానిని, నిన్ను నన్ను కూడా అంత అందంగా సక్రమంగా చేసిన దేవుడు నీ జీవితం ఎలా పనిచేయాలో ఆయనకు తెలియదా? ఇంజన్ ఎలా పనిచేస్తుందో, అది ఎంత వేగంగా నడుస్తుందో ఆయనకు తెలుసు. ఆయనకు రోడ్డుమీద మెట్ట పల్లాలు ఎలా ఉంటాయోకూడా తెలుసు. నిన్ను బాగా రద్దీలో కూడా ఎలా తీసుకొని పోవాలో కూడా ఆయనకు తెలుసు. ఆయనకు కేవలం తెలియడమేగాక, ఈ స్థావరాలను నిర్మించింది కూడా ఆయనే! ఎక్కడ ఆగాలో ఆయనకు తెలుసు – అలానే నీ జీవితం యొక్క ఉద్దేశ్యం అర్థం ఆయనకు తెలుసు!

ఈ నియమాలు బహిరంగ రోడ్డులో ఎలా పనిచేస్తాయో తెలిసికొను నిమిత్తం అపొస్తలుల కార్యములు 16వ అధ్యాయం చూడు. పౌలుకు ఇది మొదటి అనుభవం.

**లుస్త్రలో విశ్రమించడం**

**ఒక వ్యక్తిని చేర్చుకోవడం**

ప్రతిది ఊహించినట్లుగానే జరుగుతోంది. పౌలు, అతని నూతన సహచరుడు, సీల తమ రెండవ మిషనరి ప్రయాణం ప్రారంభించారు.

**అపొస్తలుల కార్యములు 16:1-3 చదువుము**

> **"పౌలు దెర్బేకును లుస్త్రుకును వచ్చెను. అక్కడ తిమోతి అను ఒక శిష్యుడుండెను. అతడు విశ్వసించిన యొక యూదురాలి కుమారుడు, అతని తండ్రి గ్రీసు దేశస్థుడు. అతడు లుస్త్రలోను ఈకొనియలోను ఉన్న సహోదరులు వలన మంచి పేరు పొందినవాడు. అతడు తనతో కూడ బయలుదేరి రావలెనని పౌలు కోరి అతని తండ్రి గ్రీసు దేశస్థుడని ఆ ప్రదేశములోని యూదుల కందరికి తెలియును గనుక వారిని బట్టి అతని తీసికొని సున్నతి చేయించెను.**

ప్రస్తుతానికి లుస్త్రలో కొంత వరకు నెమ్మదిగాయుండి. పౌలు అక్కడ ఉన్నప్పుడు, అతడు తోటి క్రైస్తవ విశ్వాసులతో కలిసిపోయాడు. ఇది మొదటి మిషనరీ ప్రయాణంలో జరిగింది.

అపొస్తలుల కార్యములు 14వ అధ్యాయంలోని మన చర్చను జ్ఞాపకం చేసుకొన్నట్లయితే, ఇక్కడే పౌలు బర్నబాలు పొరపాటున ద్యుపతియనియు హెర్మోసు దేవుండ్లుగా పరిగణింప బడ్డారు. వీరిరువురు దేవుండ్లలో చాల ప్రాముఖ్యులైనవారు. అయితే, జనసమూహం ఆ పిమ్మట వారిద్దరు సామాన్య మనుష్యులే యని తెలుసుకున్నారు. త్వరలోనే ప్రజలందరు ఒక గుంపుగా కూడుకొని పౌలును రాళ్ళతో చావగొట్టారు పౌలు చనిపోయాడని రూఢిపరచుకున్న పిమ్మట వారు అతనిని విడిచి వెళ్ళిపోయారు.

ఈ సంఘటనల తరువాత లుస్త్రులో యూనికె యనే స్త్రీ, ఆమె తల్లి లోయి క్రీస్తును అంగీకరిండం జరిగింది. ఈ ఇద్దరు స్త్రీలు ముందే యూదా మతములోనికి చేరారు. యూనికె ఎంతో భక్తి విశ్వాసులతో తన కుమారునికి పాత నిబంధనను నేర్పించింది. వాస్తవానికి 2 తిమోతి 3వ అధ్యాయంలో తిమోతి చిన్న వయసులో నున్నప్పుడే పరిశుద్ధ లేఖనాలు నేర్పించ బడ్డాడని పౌలు అంటాడు. పౌలు ఈ విషయాన్ని పదిహేనవ వచనంలో ఇలా వ్రాస్తాడు.

> **"క్రీస్తు యేసు నందుంచ వలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరి శుద్ధ లేఖనములను బాల్యమునుండి నీ వెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢియని తెలిసి కొన్నది యెవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని వాటి యందు నిలకడా ఉండుము"** (2 తిమోతి 3:15).

ప్రతి తల్లి తన బిడ్డలకు ఇలా వాక్య తర్ఫీదును చేయాలని నేను ఆశిస్తాను. బహుశ, యూనికె వలె తన బిడ్డలకొరకు వారు కూడ తిమోతిలా తయారవ్వాలని ప్రతి ఒక్కరు ప్రార్థించాలి. తన కొడుకు కూడా ఒక ఆధ్యాత్మిక నాయకుడవ్వాలని ప్రతి తల్లి ప్రార్థించాలి. దేవుడు ఈ ప్రార్థనకు జవాబు నిచ్చాడు. గాని తిమోతి యువకుడైన పిమ్మటే అతని ప్రార్థనకు జవాబు దొరికింది. ఆ సమయంలోనే, పౌలు లుస్త్రుకు తిరిగి వచ్చి తిమోతిని తన ఆత్మీయ కుమారునిగా దత్తత చేసుకున్నాడు.

తిమోతి యొక్క అవిశ్వాసియైన తండ్రి తన భార్య తన కుమారునికి పాత నిబంధన ధర్మశాస్త్రం నేర్పించడానికి ఒప్పుకున్నప్పటికి, ఆమె తిమోతి తమ గుంపులో చేరుటకు పౌలుచే ఆహ్వానించబడప్పటికి, తిమోతి ఒక మిశ్రమ వివాహం నుండి వచ్చి సున్నతి పొందలేదన్న సమస్య ఉండింది. ఈ సమస్య పరిష్కరించబడవల్సిన అగత్యత యుండింది.

తిమోతి తన తల్లి ద్వారా యూదా వారసత్వము, రక్త బంధముందని అంగీకరించినప్పటికి, వారు తిమోతి సునగోగులో మాట్లాడుటకు గాని, లేదా పిల్లలకు పాత నిబంధన బోధించుటకు ఎన్నటికి అనుమతించలేదు. సంఘం, నేటికి కూడా ఈ సమస్యతోనే సతమతమౌతోందని గుర్తుంచుకోండి.

మూడవ వచనంలో పౌలు చేసిందాన్ని గుర్తుంచుకోండి.

అతడు తిమోతిని తీసుకొనిపోయి సున్నతి చేయించెను. ఎందుకనగా అక్కడ ఎక్కువమంది యూదులున్నారు, మరియు తిమోతి తండ్రి గ్రీకు దేశస్థుడు.

అనేక మంది రచయితలు పౌలు ఈ విషయంతో రాజీపడినందుకు అతనిని విమర్శించారు. అన్యులను, సున్నతి లేకుండ సంఘంలో చేర్చుకొనినందున అతడు తిమోతికి సున్నతి చేయించి రాజీ ధోరణిని అవలంబించాడు.

పౌలు ఎన్నడు సున్నతిని వ్యతిరేకించలేదు. గాని రక్షణకు సున్నతియే మార్గమను విషయాన్ని అతడు వ్యతిరేకించాడు.

గనుక తిమోతి రక్షణకు సున్నతి ప్రాముఖ్యమైంది గాకపోయినా, తిమోతి పరిచర్యకు అది అవసరమై యుండింది. ఇప్పుడు, అతడు ప్రపంచంలోనున్న సునగోగులన్నిటిలో అంగీకరింపబడ్డాడు.

## పరిశుద్ధులను బలపరచుట

### తీర్మానములను వివరించుట

ఇప్పుడు, 4,5 వచనాలు చూడు.

> **"వారు ఆయా పట్టణముల ద్వారా వెళ్ళుచు, యెరూషలేములో నున్న అపొస్తలులను పెద్దలను నిర్ణయించిన విదులను గైకొనుటకు వాటిని వారికి అప్పగించిరి, గనుక సంఘములు విశ్వాసమందు స్థిరపడి,**

**అనుదినము లెక్కకు విస్తరించుచుండెను"** (అపొస్తలుల కార్యములు 16:4,5).

ఇంతవరకు బాగానే యుంది. పౌలు పరిచర్యను గూర్చి మనం వినాల్సిందేనా? సేవలో క్రొత్త వారు చేరారు; ఈ పట్టణాలలో నూతన విశ్వాసులు ఉండి సంఘాలలో చేరారు. వారు బోధిస్తు, ప్రసంగిస్తున్నారు, గనుక సంఘాలు ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందసాగాయి.

"నీవు సువార్తను ప్రకటించు లేదా ప్రోత్సహించు" పౌలు, ఆయన బృందం సేవలో చురుకుగా సాగిపోయారు.

**ఫ్రుగియలో నిరాకరింపబడ్డారు.**

**బితూనియాలో అడ్డగింపబడ్డారు**

**రోడ్డు మార్గంలోని అడ్డంకులను అధిగమించారు.**

మార్పు చేయడమే పౌలు పరిచర్య; అయినప్పటికి ఆరవ వచనం కొనసాగించు.

**"ఆసియాలో వాక్యము చెప్పకూడదని పరిశుద్ధాత్మ వారి నాటంకపరచినందున వారు ఫ్రుగియా, గలలియ ప్రదేశముల ద్వారా వెళ్ళిరి మరియు దగ్గరకు వచ్చి బితూనియాకు వెళ్ళుటకు ప్రయత్నము చేసిరి"** (అపొస్తలుల కార్యములు 16:6).

ఒక్క నిమిషం ఆగు! పరిశుద్ధాత్మ ఆసియాలో సువార్త ప్రకటించకుండా అడ్డగించడమంటే ఏంటి? వారు వినవల్సిన అవసరంలేదా? పౌలు మొత్తం ఖండాన్ని తప్పింపబడాలని పౌలు చెప్పబడ్డాడా?

సువార్తలో దేవుని సార్వభౌమత్వమంటే అదీ సువార్తను పంచుకోవడమంటే గూడా అదే!

నేను, ఇప్పుడు, తదుపరి రానైయున్న వాక్యభాగంలోని ఒక రహస్యాన్ని మీతో పంచుకుంటాను. దేవుడు పౌలును తన సువార్తతో యూరపు ఖండానికి వెళ్ళాలని ఆశించాడు. పౌలుకు ఆవిషయం ఇంకా తెలియదు.

పరిశుద్ధాత్ముడు పౌలును ఎలా అడ్డగించాడా మీరు తెలుసుకోవాలని ఆశపడుతున్నాను. పౌలు ఆశ్చర్యపడుతున్నాడు. "అడ్డగింపబడుట" (ఆటంకపరచబడుట)యను గ్రీకుపదం **కాలోస్** అర్థం=తగ్గింపబడుట, లేదా సవరించుకోవడం యని అర్థాలున్నాయి – అనగా మిషనేరీలు ఒక వైపుగా దున్నుతుంటే, పరిశుద్ధాత్మ వారిని మరోవైపు తిప్పుతాడు. అది ఎలా జరుగుతుందో మనకు తెలియదుగాని, పరిశుద్ధాత్మ ఆసియాలో వారికి తలుపులను తెరచియించలేదు.

పరిశుద్ధాత్మ పౌలు పట్ల జరిగించిన కార్యమిది. పౌలు ఐరోపాకు వెళ్ళాలనునది పరిశుద్ధాత్ముని యొక్క ఉద్దేశ్యమై యుండెను. 7వ వచనము చూడుము.

**"ఆసియాలో వాక్యము చెప్పకూడదని పరిశుద్ధాత్మ వారినాటంక పరచినందున, వారు ఫ్రుగియ గలతీయ ప్రదేశముల ద్వారా వెళ్ళిరి. మసిదోనియ దగ్గరకు వచ్చి బితూనియకు ప్రయత్నము చేసిరి గాని, యేసు యొక్క ఆత్మ వారిని వెళ్ళనియ్యలేదు"** (అపొ.కార్య 16:6–7).

పౌలు, అతని బృందం ఈ పట్టణాల తలుపులు తట్టడం నీవు చూచావా? అది మూసి వేయబడ్డాయి. అవి తికమక చెందాయి; నిరాశ చెందాయి. ఇలాంటి అనుభవం పౌలుకు మునుపెన్నడు సంభవించలేదు, ఎన్నడు ఎదుర్కొనలేదు.

పౌలుకు కూడ తన పట్ల దేవుని చిత్తమేంటో స్పష్టంగా తెలియకపోవడం గొప్ప విషయం కాదా? పౌలు ఆసియాలో తూర్పువైపుకు పోదలంచాడు; దేవుడు పౌలును యూరప్‌లోని పశ్చిమం వైపుకు వెళ్ళాలని ఉద్దేశించాడు.

ఒక రచయిత ఇలా వ్రాస్తాడు.

> మన జీవితంలో, దేవుడు కొన్నిసార్లు ఎంతో ఆసక్తి కరమైన పరిచర్యను ఆపివేస్తాడు లేదా మన మార్గాలలో అవరోధాలు కల్పిస్తాడు... దేవుడు ఎందుకు కొన్ని మార్గాలను మూసివేస్తాడో మనం ఊహించలేం. గనుక కష్టపడి కారణమేంటో తెలుసు కోవాలని ప్రయత్నిస్తాం. అయితే, ప్రభువు ఒక తలుపు మూసివేసి నప్పుడు, ఆయన దృష్టి మరింత ఉత్తమమైన దానిపై సారిస్తాడు. పౌలు అలాగాక

ఉత్తమమైన విషయంగా భావించి పౌలు ఆసియా యందంతట సువార్త ప్రకటించాలని తలంచాడు. అయితే, ఇప్పుడు, ఆసియానే దేవుని మార్గమై యుండింది... ఆ మార్గం అధిగమించిపోవాలి. దారిలో ఎన్నో తలుపులకు తాళం వేయబడ్డాయి... వారు మార్గం చివరకు చేరుకొనే వరకు ఎంత ప్రయత్నించిన అవి తెరచుకోలేదు.

పౌలుకు త్రోయ యనే పట్టణం ఆసియా చివరి పట్టణమై యింది. పౌలు ఆఖరకు అక్కడకు చేరుకున్నాడు. అది చాల కష్టతరమైన ప్రయాణమై ఎన్నో వందల మైళ్ళను దాటవలసి యుంది. ఈ మిషనరీ బృందానికి క్లిష్టతరమై యుండింది – వారు పశ్చిమం దక్షిణం మరియు తూర్పు వైపుకు పోకుండా దారి మూయబడింది. చిట్టచివరకు వారు త్రోయకు చేరుకున్నారు – ఇది ఎగియన్ సముద్రం అంచునవుంది. అది దాటిమరి అక్కడికి పోవడం కష్టం; గనుక వారు ఎక్కడైన తలదాచుకొని నిద్రకు విశ్రాంతి ప్రకటించాలి.

8 మరియు 9వ వచనాలు చూడు.

> **"అంతట వారు ముసియను దాటి పోయి త్రోయకు వచ్చిరి. అప్పుడు మాసిదోనియ దేశస్థుడొకడు నిలిచి – నీవు మాసిదోనియాకు వచ్చి మాకు సహాయము చేయుమని తనను వేడుకొనుచున్నట్లు రాత్రివేళ పౌలునకు దర్శనము కలిగెను"** (అపొ. కార్య 16:8,9).

ఇది ఒక కలగాదు; ఇది ఒక మానవాతీతమైన దర్శనం; దేవుడు ప్రణాళికను తయారు చేసియుంచాడు. మాసిదోనియ నుండి వచ్చిన ఒక వ్యక్తి తనముందు నిలిచియున్నట్లు పౌలు తన దర్శనంలో చూచాడు. అది పౌలుకు ఎలా తెలిసిందో మనకు తెలియదు – బహుశ "మాసిదోనియ" యనే పదం అతని మనస్సులో తళుక్కున మెరసియుండాలి. "వచ్చి మాకు సహాయం చేయమని" ఆ మనుష్యుడు పౌలును బతిమాలు కొంటున్నాడు.

పదియవ వచనం కొనసాగించు.

> **"అతనికి ఆదర్శనము కలిగినప్పుడు వారిని సువార్త ప్రకటించుటకు దేవుడు మమ్మును పిలిచియున్నాడని మేము నిశ్చయించుకొని వెంటనే మాసిదోనియాకు బయలు దేరుటకు యత్నము చేసితిమి"** (అపొ కార్య 16:10).

దేవుని సమయం గూర్చి గమనించు.

పౌలు అనుభవం గూర్చి గమనించి, దేవుని కాలం గూర్చి నేను మరో తీర్మానానికి వచ్చాను;

- పౌలు ఎప్పుడు తన ప్రయాణం ప్రారంభించాడో ఎక్కడ ముగిస్తాడో తెలియదు!
- పౌలు తాను యేంచేయాలో చెప్పబడకుండానే తన పనిని మధ్యలో ఆపవలసి వచ్చింది.

> **"ఇది అబ్రాహాము తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలు వెళ్ళెను. మరియు ఎక్కడికి వెళ్ళ వలెనో అది ఎరుగక బయలు వెళ్ళెను."** (హెబ్రీ 11:8) వలె ఉన్నది.

నీవు కూడా అలా తలుస్తున్నావా?

- పౌలు శారీరక, మానసిక సవాళ్ళను ఎదుర్కొన్నాడు గాని అవి ఎంతకాలం వుంటాయో తెలియదు.

## అన్వయింపు

నీవు ఆటంకపరచ బడినప్పుడు నీవు యేంచేయాలి!

త్రోయ అంచుకు నీవు చేరుకున్నప్పుడు నీవు ఏం చేస్తావు? జవాబులేదు, నిరాశ! మూతవేయబడిన తలుపులు; అలసట? నీవు అలావేచియున్నప్పుడు నీవు చేయవలసిన ఏన్నో ఉన్నాయి గనుక నేను కొన్ని సూచనల నివ్వనిమ్ము.

దేవుడు తన సమయాన్ని తాను తీసుకొనేలా చేసి నీవు ప్రారంభించు.

1. దేవుడు తన సమయం తీసుకొనేలా చేసి అప్పుడు నీవు మొదలెట్టు; మౌనంగా ఉండు. దేవునితో మాట్లాడుటకు అవకాశం కల్పించిన ఒక వ్యక్తి యొక్క కథను నున్న చెప్పనియ్యండి – ప్రభూ, నీ దృష్టిలో లక్ష సంవత్సరాలంటే ఎంత?

దేవుడు ఇలా స్పందించాడు, "లక్ష సంవత్సరాలు నా దృష్టిలో ఒక రెప్పపాటు కాలమే".

మంచిది, నీ దృష్టిలో లక్ష రూపాయల విలువెంత?

ప్రభువు ఇలా అన్నాడు. "లక్ష రూపాయలు నాకు ఒక నాణెంతో సమానమే".

అప్పుడు ఆ వ్యక్తి పండ్లు ఇకిలించి ప్రభూ నాకు ఒక నాణెం ఇవ్వు! అన్నాడు.

ప్రభువు ఇలా అన్నాడు, మంచిది, తప్పకుండ ఇస్తాను. ఒక సెకండులో నీకు అందచేస్తాను.

మన విలువలు, మన కాలం; మన తలంపులు అవి దేవుని తలంపులవంటివై యుండలేదు.

ఒకవేళ పౌలు కొంచెం మూర్ఖంగా పరిశుద్ధాత్మ కాలాన్ని అడ్డగించినట్లయితే, అతడు ఆసియా మైనర్‌లోనే ఉండిపోయి తనకు ఎక్కువగా సహాయం చేసే మిత్రుని కోల్పోయి యుండేవాడు. పోగొట్టుకోవడం చాల సులభం, అయితే పదియవ వచనం మరోసారి గమనించినట్లయితే, అపొస్తలుల కార్యములలో ఇంతకు మునుపు జరగని మార్పు ఒకటి జరిగింది. అదే చాల చిన్నమాట "మేము" అపొస్తలుల గ్రంథకర్త హఠాత్తుగా ఈ సంఘటనలోని జారుకుంటాడు. వినయంగా మమూలుగా, తాను ఈ నాటకంలో ఒక భాగమని లూకా తన పాఠకులకు సమాచారం అందిస్తాడు "మేము" యనే పదం మూడు పర్యాయాలు అపొస్తలుల కార్యములలో ఉపయోగిస్తాడు.

ప్రస్తుతం, ఇతర లేఖనాల నుండి లూకా నిజంగా పౌలుతో ప్రయాణం చేసే వ్యక్తి యయ్యాడు. వాస్తవానికి, పౌలు రోమా చెరసాలలో శిరచ్ఛేదనం నిమిత్తం కనిపెట్టుకొని యుండగా, అతడు తిమోతికి ఇలా వ్రాస్తాడు (2 తిమోతి 4:11)

లూకా మాత్రమే నాయొద్ద ఉన్నాడు....

పౌలు, లూకా ఎలా కలిసికొన్నారో యనునది మనం కేవలం ఊహించగలం. ఎఫ్. బి. మెయర్ చాలకాలం క్రితం ఇలా వ్రాస్తాడు.

ఒకవేళ పౌలు ఆసియాలోని మార్కెటు స్థలములో ఉండి యున్నట్లయితే, యూరప్ ఖండం ఆయన పెదవుల నుండి సువార్త వినియుండేది గాదు. అయినా 5-6 వందల మైళ్ళ విలువైన నడక అది కూడా, ఆతిథ్యమివ్వని ప్రాంతాలలో సాగిపోవడం బలహీనుడైన పౌలును చాల బలహీనుని గావించియుడవచ్చు త్రోయ ప్రాంతంలో మెట్టపల్లాలోని నడక పౌలుకు కొంతైన వైద్య సదుపాయం అవసరమైయుండాలి. ఒక వైద్యుని కొరకు వెదుకు కుంటు తిమోతి బయలు దేరినప్పుడు అతడు లూకాను కనుగొని, తద్వారా చరిత్రను సృష్టించాడు.

ఒక యౌవనస్థుడైన వైద్యుడు అవసరములోనున్న యాత్రికుని దగ్గరకు వచ్చినట్లయితే ఆయన తప్పకుండా రోగితో చాలాసార్లు మాట్లాడుతాడు. పౌలు యొక్క వ్యక్తిత్వం, అతని సువార్త సందేశం వైద్యున్ని క్రీస్తు చెంతకు తీసుకొని వచ్చింది, అతనిపై గొప్ప ప్రభావాన్ని కనపరిచింది.

అతడు తన ప్రయాణం కొనసాగించాలన్న పౌలు హెచ్చరికలు విన్నాడు. పౌలు నూతన స్నేహితుడు పౌలు సందేశం పాటించాడు. గనుక ఐరోప ఖండంకు సువార్తను తీసుకొని పోవడం చాల ఆనందకరంగా, ఆసక్తితో కూడినదైయుండింది. ఫిలిప్పీలో ఒక చెరసాలయుంది, ఆ పట్టణములో ప్రజలు ఉన్నారు. ఈ అద్భుతమైన మనిషి, అతని మనస్సు, శరీరం నలిగిపోతే ఏంచేయగలడు?

వైద్యుడైన లూకా ఈ భీతిగొల్పె అవకాశాలను పరిగణించే కొలది అతని ఆత్మలో మెల్లనైన స్వరం వినగల్గుతున్నాడు. ధైర్యశాలులైన ఆ చిన్ని గుంపులో క్రైస్తవ యోధులలో ఒక వైద్యునికి స్థానముందా? పౌలు తన స్వరంతో మాట్లాడినప్పుడు ఒక వైద్యునిగా లూకా తన చేతులతో పని చేయగలడా? అతడు సంఘాలలో ఉన్న రోగులను, ముసలి వారిని దర్శించగలడా, అతని సహచరుడు ఒక ప్రక్క పౌలు తన ప్రభువు యొక్క సందేశాన్ని సునగోగులలో ప్రకటిస్తున్నాడు.

ఈ ప్రశ్నలు ఈ వైద్యుని ఎంతకాలం వేధించియుండాలో మనకు తెలియదు; పౌలు అతని సహచరులు ఓడ ఎక్కినపుడు వారు ఆ వైద్యుని చూచి ఆనందభరితులయ్యారు, అతడు కూడ తన వైద్యపరికరాలతో గూడిన సంచితో ఆ బృందాన్ని చేర్చుకున్నాడు.

త్రోయలో ఏం జరిగింది? పౌలు ఎంతో సహనంతో దేవుని సమయం కొరకు కనిపెట్టుకొనియుండుట వలన వైద్యుడైన

లూకాను తన జీవన సహచారిగా చూడడం ఎంతో ఆనందాన్ని కల్గించింది.

**2.** విశ్వసించినట్లయితే, దేవుని చిత్తం నీకు బయలు పరచబడును.

నీవు రక్షింపబడినప్పుడు దేవుడు తనచేతులు కడుగుకొని "అవును అతనికి అది జరిగింది" అని చెప్పలేదు. అది కొత్తగా పైలట్ అయిన యువకుని బోయింగ్ 757 విమానం పైలట్ స్థానంలో కూర్చోబెట్టి – మంచిగా ప్రయాణం చేయమని చెప్పినట్లు ఉంటోంది.

పోతే, తదనంతరం కొలస్సీయులను తన పత్రిక ద్వారా (1:9) దేవుని చిత్తాన్ని వారికి బయలు పర్చిప్రోత్సాహిస్తాడు.

మీరు సంపూర్ణ జ్ఞానమును ఆత్మ సంబంధమైన వివేకము గలవరై యుండాలి... యని చెప్పాడు.

**3.** మూడు కోణాల నుండి నీవు ఆగే స్థలాలను చూచుటకు జాగ్రత్తపడుము.

నీ మోకాళ్ళపై నుండి చూడు – ప్రార్థనయనే అద్దం నుండి పరికించు. నీ మేధస్సు, మనస్సుతో ప్రార్థిస్తే దేవుడు తప్పక నీ నిమిత్తమై తన శ్రద్దను కనపరుస్తాడు.

నిరుత్సాహం, నిరాశ సమయాలలో యాకోబు 1:5 మనకు ఇలా చెప్తోంది.

> **"మీలో ఎవరికైనన జ్ఞానము కొదువగా ఉన్న యెడల అతడు దేవుని అడగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింప బడును. ఆయన ఎవరిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు"** (యాకోబు 1:5).

గనుక అడుగు, అయితే నీవు అడుగుతున్నప్పుడు చాలా జాగ్రత్తతో మోకాళ్ళపై నుండి లేఖనము అనే అద్దం ద్వారా చూడు.

నీ కలత చెందిన మనస్సు దేవుని వాక్యాన్ని ఉల్లంఘించ కుండా చూడు. వాక్యం చెప్పని విషయాన్ని నీవు పాటించకు, దానిపై నీ ఆమోద ముద్ర వేయకు. దేవుడు జవాబు నివ్వదలంచని విషయాల నిమిత్తం నీవు ప్రార్థించకు – నీ సమర్పణను క్రీస్తు కొరకు, నీ కుటుంబం కొరకు మరియు నీ సంఘం నిమిత్తం కేటాయించు.

పరలోకమందున్న దేవుని ముందు నీవు యేమి చర్యలు చేపట్టకు ఎందుకంటే భూమి మీద నీవు ఒక్కడవే ప్రత్యేకమైన వ్యక్తిగా భావించకు. బైబిలు ఒక్కటే ప్రామాణికమైంది గనుక, నీవు వేచియున్నప్పుడు దానిని చదువుతు, ధ్యానించు.

భక్తిగల "దేవుని సలహాలు"యనే కోణం నుండి చూడు.

జ్ఞానం గలవారి దృక్పథం నుండి పరికించు. సలోమోను సామెతలు 11:14 మరియు 24:6లో ఇలా వ్రాస్తాడు.

**ఆలోచనకర్తలు అనేకలుండుట రక్షణ కరము.**

దేవుని బిడ్డలనుండే నీవు ఆలోచనను కోరుతున్నావని నిశ్చయించుకో.

దేవుడు తప్పక నీ వైపు తిరిగి నిన్ను ఆపి, నీకు తన సలహాను దయచేస్తాడు. నీవు కష్టపడి, చెమటోడ్చుటమంత దేవుని ప్రణాళికలో భాగమే, అది ఆయన విధానం. పౌలు యూరపు ప్రయాణం ఇది చాల ప్రాముఖ్యమైన పద్ధతి గూడా.

గనుక, దేవుని పట్ల సంపూర్ణ శ్రద్దను అగపరచు, త్రోయ వంటి పరిస్థితులలో నిన్ను నీవు మరొక సారి ఆయనకు క్రొత్తగా సమర్పించుకో. అలా చేయడం ద్వారా, నీవు ఆయన జవాబు కొరకు సిద్ధపడి యుండగలవు. ఆ జవాబు ఎప్పుడు వచ్చిన ఫరవాలేదు.